



గంగ ఒడికి దుర్గమ్మ

11 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న దేవీమాత విగ్రహాల నిమజ్జనం శనివారం కర్నూలు నగరంలో ఘనంగా ముగిసింది. నగరం లోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన దాదాపు 250కిపైగా విగ్రహాలు నిమజ్జనానికి సంకల్‌భాగ్‌లోని దుర్గాఘాట్‌కు చేరుకున్నాయి. దేవీ మాత శోభాయాత్రలో నృత్యాలు, మేళతాళాలతో యువత ఉత్సాహంగా పాల్గొంది. 11 రోజుల పాటు పూజలు అందుకొని, మొక్కులు తీర్చిన దుర్గమ్మా.. వెళ్లిరా వమ్మా..! అంటూ భక్తులు అమ్మవారిని సాగనంపారు.

- కర్నూలు (ఆంధ్రజ్యోతి)

వివరాలు 7లో



నిమజ్జనంలో పాల్గొన్న టీజీ వెంకటేశ్, ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

భద్రత ప్రశ్నార్థకం



అవుకు రిజర్వాయర్ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నిర్వహణ సరిగా లేక ఎర్రరాతితో నిర్మించిన రివిట్‌మెంట్ కుంగిపోతుంది. ఈసారి కూడా రిజర్వాయర్ పరిస్థితిని అంచనా వేయకుండా పూర్తిస్థాయికి చేరువలో నీటిని నింపారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రివిట్‌మెంట్ కుంగిపోయింది. ఇలాంటి స్థితిలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటంపై లోతట్టు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- ప్రమాదపు అంచుల్లో అవుకు రిజర్వాయర్
- మళ్లీ కుంగిన రివిట్‌మెంట్
- మట్టికట్టల నుంచి బయటకు వస్తున్న నీరు
- ఆందోళనలో రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు

అవుకు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): అవుకు రిజర్వాయర్ భద్రత ప్రశార్థకంగా మారింది. 2005లో పాలేరు, గొల్లలేరు, తిమ్మరాజు చెరువులను కలుపుతూ రిజర్వాయర్ రూపుదిద్దుకుంది. రెండో దశ 2010కి 4.148 టీఎంసీల నీటి సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేశారు. పాలేరు, తిమ్మరాజు చెరువులకు గతంలో ఉన్న తూముల వద్ద నిర్మాణ లోపం జరిగినట్లు స్పష్టమవుతుంది. మొదటి దశ పూర్తయ్యాక 1.86టీఎంసీల నీటిని నింపినపుడే పాలేరు చెరువు తూము వద్ద రివిట్‌మెంట్ కుంగి గండి పడింది. లోతట్టు గ్రామాల్లోని పొలాల్లోకి నీరు చేరి నష్టం వాటిల్లింది. 2015లో అప్పటి టీడీపీ ప్రభుత్వం డ్యాం సేఫ్టీ రివ్యూ ప్యానల్ బృందంతో పరిశీలన చేయించింది. రివిట్‌మెంట్ కుంగిన ప్రాంతంలో రంధ్రాలు వేసి ప్లాస్టిక్ పైపుల ద్వారా కాంక్రీట్‌ను లోపలికి పంపి లీకేజీని కొంతమేర అరికట్టారు.



నీరు లీకేజీ ధాటికి రంధ్రం పడి దెబ్బతిన్న మట్టికట్ట



నిండు కుండలా అవుకు రిజర్వాయర్

నిర్వహణను గాలికొదిలేసిన వైసీపీ

స్పిల్‌వే గేట్లు, పాలేరు స్లూయిస్ మరమ్మతుల కోసం రూ.2.46 కోట్లు అంచనా వ్యయాన్ని రూపొందించి 2022లో అప్పటి వైసీపీ ప్రభు త్వానికి పంపారు. నిధుల విడుద లలో నిర్లక్ష్యం వహించి రిజర్వాయర్ నిర్వహణను గాలికొదిలేసింది. రిజర్వాయర్‌లో 3.65 టీఎంసీల నీరు చేరితేనే 2024లో కుంగిన ప్రాంతంలోనే మళ్లీ రివిట్‌మెంట్ కుంగిపోయి మట్టికట్టల నుంచి నీరు లీకవుతూ బయటకు వస్తుంది. రిజర్వాయర్‌కు ముప్పు పొంచి ఉండటంతో జీఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా 12వేలు క్యూసెక్కుల నీటిని కడప జిల్లాకు వదిలేశారు.

మట్టికట్ట నుంచి భారీగా నీరు..

గత ఏడాది సెప్టెంబరులో తిమ్మరాజు చెరువు రివిట్‌మెంట్ కుంగిపోగా నల్లమట్టిని కప్పి వదిలేశారు. మళ్లీ అదే చోట ఆరు మీటర్లు పొడవు, నాలుగు మీటర్లు వెడల్పుతో రివిట్‌మెంట్ కుంగింది.

మిగతా 8వ పేజీలో



మట్టి కట్టల నుంచి లీకవుతున్న నీరు

సదా 'ఆటో డ్రైవర్ల సేవలో'

- జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల ఆనందోత్సాహాలు
- అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నాయకులు
- 10,006 మందికికి రూ.15.09 కోట్లు లబ్ధి



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల టౌన్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు రాష్ట్రం ప్రభుత్వం శనివారం అమలు చేసిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి స్పందన లభించింది. ఈ పథకం అమలుతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 10,006 మంది లబ్ధిదారులకు రూ.15.09 కోట్లు మంజూరు చేశారు. నంద్యాల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ రాజకుమారితో పాటు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వయంగా ఆటో నడిపారు. ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్వయంగా ఖాకీ చొక్కా ధరించి ఆటో నడిపారు. అదేవిధంగా నందికొట్కూరులో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, డోన్‌లో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన భారీ ఆటో ర్యాలీలో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



నంద్యాలలో హాజరైన ఆటో డ్రైవర్లు

డ్రైవర్లు ఉన్నతంగా రాణించాలి : కలెక్టర్

ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం స్థానిక టౌన్‌హాలులో రవాణా శాఖ ఆధ్వర్యంలో 'ఆటో డ్రైవర్ల సేవ' ప్రారంభోత్సవంలో కలెక్టర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈపథకం కింద నంద్యాలలో 2,217, ఆళ్లగడ్డ 1170, శ్రీశైలం 1,654, పాణ్యం 611, నందికొట్కూర్ 1,697, డోన్ 1,363, మొత్తం 10,006 మందికి వారి ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15వేలు జమ చేశారన్నారు. ఎవరైనా అనివార్య కారణాల వల్ల వారి ఖాతాల్లో జమ కాకుంటే స్థానిక సచివాలయాల్లో ఫిర్యాదు చేస్తే వారి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైవర్లు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఆటో ప్రయాణించి ఆటో డ్రైవర్లకు ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శివారెడ్డి, ఆర్టీవో శ్రీకాంత్, ఎంవీఐ సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఏసీ వెంకటదాస్, సచివాలయ సిబ్బంది పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపయోగకరంగా ఉంది



'ఆటో డ్రైవర్ల సేవ'లో భాగంగా రూ.15 వేలు శనివారం ఖాతాలో జమ అయ్యాయి. దీంతో ఏడాదికి ఆటో ఖర్చులకు సరిపోతుంది. కొంత ఉపయోగరకంగా ఉంది. ఉపశమనం కలుగుతుంది.

● హుస్సేని,
ఆటో డ్రైవర్, రైల్వేస్టేషన్ రోడ్డు, నంద్యాల.

కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు



ప్రభుత్వం నుంచి వచ్చిన మొత్తం రూ.15వేలు ప్రస్తుతానికి పిల్లల ఫీజులకు, చాలా ఉపయోగకరంగా ఉంది. ఇందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు.

● సాధిక్,
ఆటో డ్రైవర్, ఎన్జీవో కాలనీ, నంద్యాల

అభివృద్ధిని ఓర్చుకోలేని వైసీపీ

● మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్చుకోలేకపోతోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లె పట్టణంలో 'ఆటో డ్రైవర్ల సేవలో..' పథకానికి మంత్రి శ్రీకారం చుట్టారు. కొత్త బస్టాండ్ వద్ద జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. మంత్రి ఖాకీ చొక్కా ధరించి స్వయంగా ఆటోను నడిపారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. పాతవాహనదారులకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించిన ఘనత తమదేనన్నారు.



మెగా చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ



ఆళ్లగడ్డ: ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



నందికొట్కూరు: ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



డోన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

వృత్తి ధర్మాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి

● ఏపీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ అబ్రహాం

పాణ్యం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులుగా జీవితాన్ని ప్రారంభిస్తున్న డీఎస్సీ అభ్యర్థులు తమ వృత్తిని బాధ్యతగా నిర్వర్తించాలని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకుడు ఎస్.అబ్రహాం అన్నారు. పాణ్యంలోని విజయానికేతన్ పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతున్న ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోతున్న అభ్యర్థులు చివరి వరకు ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఉపాధ్యాయులుగా జీవితంలో మీరు సక్సెస్ అయినట్లేనన్నారు. మీ ప్రవర్తనే మీ వృత్తి అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటిని చిన్న సమస్యలుగా గుర్తించినప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆయన ఉపాధ్యాయుల సౌకర్యాలు పరిశీలించారు. దివ్యాంగులకు, గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసినట్లు డీఈవో తెలిపారు. ఉపాధ్యాయుల వివరాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్‌రెడ్డి, ఎంఈవో కోటయ్య, సుబ్రహ్మణ్యం, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



నూతన ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అబ్జర్వర్

సింగిల్ విండో ద్వారా అనుమతులు

● జేసీ విష్ణుచరణ్



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

నంద్యాల నూనెపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో టపాసు విక్రయశాలల ఏర్పాటు కోసం సింగిల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయనున్నట్లు జేసీ సి.విష్ణుచరణ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ వీసీ హాల్లో తాత్కాలిక టపాసు విక్రయశాలల ఏర్పాటుపై అధికారులు, వ్యాపారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖల అను మతులను ఒకేచోట సింగిల్‌విండో వ్యవస్థ ద్వారా మంజూరు చేసేలా చర్యలు చేపట్టామన్నారు. తాత్కాలిక టపాసు విక్రయశాలల లైసెన్స్ కావాల్సిన వ్యాపారులు ఈనెల 15 తేదీ లోపు దరఖాస్తులు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి ఈనెల 18 వతేదీ లోగా అనుమతులు జారీ చేస్తామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు, నంద్యాల, డోన్ ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు పాల్గొన్నారు.

రమణీయం.. మాళమల్లేశ్వరుడి రథోత్సవం

హొళగుంద, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బన్ని ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం బిలేహాల్ గ్రామస్థులు మేటి కుంభంతో రావడంతో రథోత్సవం ప్రారంభమైంది. రాత్రి మాళమల్లేశ్వర స్వామివారికి నెరణికి గ్రామ పురోహితులు పంచామృతము, రుద్రాభిషేకము, బండారార్చన, రథసంస్కారము, రథాంగ హోమం వంటి ప్రత్యేక పూజలను చేశారు. మాళమల్లేశ్వర స్వామివారి విగ్రహాలను రథంపై ఉంచి ఎదురు బసవన్న గుడి వరకు వైభవంగా నిర్వహించారు.



మాళ మల్లేశ్వర స్వామి రథోత్సవం

శ్రీశైలానికి స్వల్పంగా తగ్గిన వరద

● రెండు గేట్లు మూసివేత



8 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

శ్రీశైలం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్వల్పంగా తగ్గింది. అధికారులు రెండు గేట్లను మూసివేశారు. 8 గేట్ల ద్వారా సాగర్‌కు 2,21,664 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ఎగువ జూరాల గేట్లు, విద్యుదుత్పత్తి, సుంకేసులు, హంద్రి మొత్తం 2,27,822 క్యూసెక్కులు వచ్చి చేరింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి డ్యాం నీటిమట్టం 884 అడుగులు కాగా నీటినిల్వ సామర్థ్యం 210 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి అనంతరం 65,976 క్యూసెక్కులు విడుదల చేశారు. గడిచిన 24 గంటల్లో రెండు విద్యుత్ కేంద్రాల్లో 32.291 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేసి జెన్‌కో అధికారులు గ్రిడ్‌కు అనుసంధానం చేశారు.


దుర్గా ఘాట్‌లో దేవీమాత నిమజ్జనం








నగరంలో అమ్మవారి శోభాయాత్ర


సీతారామ నగర్‌లో దుర్గామాతను నిమజ్జనానికి సాగనంపుతున్న మహిళలు


దుర్గా ఘాట్ వద్ద భక్తులు

గంగ ఒడికి దుర్గమ్మ

- భక్తిశ్రద్ధలతో జగన్మాత నిమజ్జనం
- ఉత్సాహంగా యువత, మహిళలు నృత్యం
- సంప్రదాయలకు ప్రతీక దుర్గాదేవి నిమజ్జనోత్సవం
- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

కర్నూలు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా వేడుకల్లో భాగంగా కొలువుదీరిన దుర్గమ్మ 11 రోజులు భక్తుల పూజలు అందుకుని శనివారం గంగమ్మ ఒడికి చేరారు. నగర వీధులు ఎటు చూసినా దుర్గామాత పూజలు, పాటలతో ఆధ్మాతిక శోభితమై విరాజిల్లింది. లక్షలాది భక్తుల పూజలు అందుకొని, వారి మొక్కులు తీర్చిన దుర్గామ్మా.. పోయిరావమ్మా..! అంటూ భక్తులు సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కనుల పండువగా నిమజ్జన మహోత్సవం కొనసాగింది. శనివారం సాయంత్రం సంకల్‌బాగ్‌లోని తుంగభద్ర నదిలో నిమజ్జనం నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఎస్పీ విక్రాంత్ పాటిల్, మేయర్ బీవై రామయ్య, విశ్వహిందు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయి రెడ్డి, బీవీ రెడ్డి, కల్కూర చంద్రశేఖర్, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, నగర ప్రముఖులు దుర్గా ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలన చేసి నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ దుర్గమ్మ ప్రతిమను తలపై మోసుకొచ్చి నిమజ్జనం చేశారు. అనంతరం రావణాసుర దహనం నిర్వహించారు. దాదాపు నగర వ్యాప్తంగా 250 విగ్రహాలు నిమజ్జనానికి తరలి వచ్చాయి. సంప్రదాయ నృత్యాలతో అలరించిన కళాకారులకు జ్ఞాపికలు, శాలువాలతో టీజీ వెంకటేశ్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాల సమ్మేళనమే దుర్గామాత వేడుకలు అన్నారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ తరువాత ఆ స్థాయిలో దేవిశరన్నవరాత్రులు కర్నూలు నగరంలో జరుపుకోవడం గర్వకారణమన్నారు.








కళాకారులతో టీజీ వెంకటేశ్, ఎస్పీ దంపతులు


తుంగభద్రకు గంగాహారతి

మహానందీశ్వరుడి సన్నిధిలో సినీ దర్శకులు


అర్చకుల ఆశీర్వాదం పొందుతున్న సినీ దర్శకులు హరీశ్ శంకర్, వశిష్ట

మహానంది, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మహానందీశ్వరుడిని తెలుగు సినీ దర్శకులు హరీశ్ శంకర్, వశిష్ట(బింబిసారా ఫేమ్) శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద వీరికి అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో మహానందీశ్వరుడికి అభిషేకం, కామేశ్వరీదేవి ఆలయాల్లో కుంకుమార్చన పూజలను చేశారు. అలంకార మంటపంలో ఆలయ అర్చకులు సుబ్బయ్యశర్మ, జనార్దన్‌శర్మ ఆశీర్వదించి, ప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా ఆలయం వెలుపల దర్శకులతో అభిమానులు ఫొటోలు దిగడానికి ఆసక్తి చూపారు. ప్రస్తుతం పవన్‌కల్యాణ్ హీరోగా శ్రీలీల హీరోయిన్ నటిస్తున్న సినిమాకు దర్శకత్వం వహిస్తున్నట్లు హరీశ్ శంకర్ తెలిపారు. చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నట్లు దర్శకుడు వశిష్ట వివరించారు.

అహోబిలేశుడిని దర్శించుకున్న ప్రముఖ సినీ దర్శకులు

ఆళ్లగడ్డ: అహోబిలం క్షేత్రాన్ని శనివారం విశ్వంభర సినిమా దర్శకుడు వశిష్ఠ, గబ్బర్ సింగ్ సినిమా దర్శకుడు హరీష్ శంకర్ దర్శించుకొని లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నవ నవసింహ క్షేత్రాలలోని ఏడు ఆలయాలను వారు దర్శించుకొన్నారు. ఆలయ వేద పండితులు వారికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. వారి వెంట అహోబిల ఈవెంట్ మేనేజర్ బొప్పా సుబ్రహ్మణ్యం ఉన్నారు.

ఓటు హక్కును కాలరాస్తున్న బీజేపీ

- నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్


సంతకాలు సేకరిస్తున్న లక్ష్మీనరసింహయాదవ్

కల్లూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని నంద్యాల డీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు లక్ష్మీనరసింహయాదవ్ ఆరోపించారు. శనివారం దొంగ ఓటుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి చేపట్టిన సంతకాల సేకరణకు విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల తీరు వచ్చిన ఫలితాలు చూస్తుంటే ఎన్నికల సం ఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ మోసాలకు పాల్పడుతుందన్నారు. కేంద్రంలో అధికా రమే పరమావధిగా బీజేపీ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తోందని అన్నారు. ఓట్ చోరీపై దేశవ్యాప్తంగా మరో ఉద్యమం రానుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, రజాక్‌వలి, జాకీర్‌హుసేన్, విశ్వేశ్వరరెడ్డి, బోయరమణ పాల్గొన్నారు.

త్రీటౌన్ సీఐపై వేధింపుల ఆరోపణలు

నంద్యాల టౌన్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): నంద్యాల త్రీటౌన్ సీఐపై పలు వేధింపుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని మూలసాగరానికి చెందిన ఒక మహిళను గతంలో కానిస్టేబుల్ (నకిలీ వ్యక్తి) అని వేధిస్తుండటంతో అతడి నుంచి రక్షణ కల్పించాలని ఆమహిళ త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అక్కడ పట్టించుకోకపోవడంతో ఎస్పీ కార్యాలయంలో జరిగే పీజీఆర్‌లో ఫిర్యాదు చేయగా మళ్లీ అక్కడి నుంచి త్రీటౌన్‌కు వెళ్లాలని సూచించారు. బాధిత మహిళ రెండు వారాల నుంచి పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి న్యాయం జరగలేదు. ఇదే కాకుండా సీఐ తనను అసభ్యకర పదజాలంతో, లైంగికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె తెలిపారు. సీఐపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నట్టు సమాచారం. దీనిపై సీఐను వివరణ అడగగా ఇందులో ఎలాంటి వాస్తవాలు లేవని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

వైసీపీ నాయకులు బెదిరించి తీసుకెళ్లారు

- సొంతగూటికి చేరిన నూతనపల్లె ఎంపీటీసీ లక్ష్మీదేవి


ఎమ్మెల్యే, కేడీసీసీబీ చైర్మన్ సమక్షంలో తిరిగి టీడీపీలో చేరుతున్న నూతనపల్లె ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఆమె కుమారుడు కృష్ణ

కర్నూలు రూరల్ అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు తనను, తన కుటుంబ సభ్యులను బెదిరించి తీసుకెళ్లి పార్టీ కండువా కప్పినట్లు నూతనపల్లె ఎంపీటీసీ లక్ష్మీదేవి పేర్కొన్నారు. శనివారం లక్ష్మీదేవి, ఆమె కుమారుడు కృష్ణ, మనవడు మహేష్, నాగేంద్ర సొంత గూటి(టీడీపీలో)కి చేరారు. ఈనెల 2న కేడీసీసీబీ చైర్మన్ విష్ణువ ర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సమక్షంలో ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఆమె కుటుంబసభ్యులు వైసీపీని వీడి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవ ర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొందరు నాయకులు వీరందరిని తీసుకెళ్లి వైసీపీ కండువాను కప్పి ఫొటోలు, వీడియోలు తీశారు. సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేశారు. విషయం తెలిసిన వెంటనే విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరి నూతనపల్లెకు వెళ్లారు. ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఆమె కుటుంబ సభ్యులను జరిగిన ఘటనపై ఆరాతీశారు. మీకు, మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపీటీసీ కుటుంబ సభ్యులు కర్నూ లుకు వచ్చి జరిగిన ఘటనను మీడియాకు వివరించారు. కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ భర్త వాసు మరికొంతమంది వైసీపీ నాయకులు తన కుటుంబ సభ్యులను బెదిరించి తనను బలవంతంగా తీసుకెళ్లినట్లు వారు వాపోయారు. వైసీపీలో ఉన్నంతకాలం అప్పుల ఊబిలో కూరుకు పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసే వారికి ఆ పార్టీలో న్యాయం జరగడం లేదన్నారు. అందుకే వైసీపీని వీడి తిరిగి టీడీపీలో చేరుతున్నామన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి


తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ ప్రవీణ్‌కుమార్

మంత్రాలయం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ గాడి ప్రవీణ్‌కుమార్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి మంత్రాలయంలో బసచేసిన విషయం తెలిసిందే. ఆలయ ముఖద్వారం వద్ద ఆయనకు మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్‌జోషి, సురేష్ కోణాపూర్, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహమూర్తి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్రస్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠం ఏఏవో మాధవశెట్టి, మంత్రాలయం ఎస్‌ఐ శివాంజల్, జయతీర్థఆచార్, వ్యాసరాజాచార్, రంగస్వామి, లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర ఉన్నారు.

పార్కింగ్‌లో వివాదం.. ఒకరిపై దాడి

కర్నూలు క్రైం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బళ్లారి చౌరస్తా సమీపంలో హైదరాబాద్‌కు వెళ్లే వాహనాల పార్కింగ్‌లో వివాదం చోటుచేసుకుంది. విక్రమ్ అనే కారు డ్రైవర్ హైదరాబాదుకు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు బళ్లారి చౌరస్తా వద్ద కారు పార్కింగ్ చేశాడు. మరో కారు డ్రైవర్ రాధా కృష్ణ అభ్యంతరం వ్యక్తంచేస్తూ విక్రమ్‌పై దాడి చేశాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఆ ప్రాంతంలో కారు పార్కింగ్ చేయకుండా ఆంక్షలు విధించారు.

డయాబెటిక్ కిడ్నీతో కూతురికి జీవం

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మెడికవర్ హాస్పిటల్స్‌లో డయాబెటిక్ బాధితురాలైన తల్లి తన కిడ్నీని కూతురుకి ఇచ్చింది వైద్యులు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. వివరాల మేరకు.. .డోన్‌కు చెందిన ప్రత్యూష(34)కు రెండు కిడ్నీలు చెడిపోయాయి. కూతురుని కాపాడుకోవాలని తల్లి జయమ్మ(55) కూతురుని కాపాడుకోవడం కోసం తన కిడ్నీని డొనేట్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే తల్లికి షుగర్ ఉండటంతో కొంత ఆలోచించి మెడికవర్‌లో సంప్రదించారు. డా.సిద్ధార్థ హేరూర్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు, మూత్రపిండ మార్పిడి వైద్యులు అవగాహన కల్పించి, పరీక్షల అనంతరం సెప్టెంబరు 27న మార్పిడి నిర్వహించారు. సర్జరీ నఅంతరం బాధితురాలి క్రియాటినిన్ 0.8 ఉందని, యూరిన్ ఔట్‌పుట్ 5 ఎల్‌టీఎస్ రావడంతో వంద శాతం విజయవంతమైనట్లు వైద్యులు తెలిపారు. అనంతరం రోగిని డిశ్చార్జి చేశారు.

టైరు పడి వృద్ధుడి దుర్మరణం

కర్నూలు క్రైం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఓ లారీ టైర్లు ప్రమాదవశాత్తు ఊడి పడటంతో ఓవృద్ధుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కర్నూలులోని కృష్ణానగర్ ఐటీసీ సర్కిల్ వద్ద చోటుచేసుకున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వివరాలు.. స్థానిక శరీన్‌నగర్‌కు చెందిన వీరబ్రహ్మేంద్ర(65) బంగారు దుకాణం నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి 8గంటల ప్రాంతంలో తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నాడు. తమిళనాడు నుంచి ఓకంటైనర్ చెరుకు కటింగ్ యంత్రాన్ని యాదగిరి గుట్టకు తీసుకెళ్తోంది. ఐటీసీ ఫ్లైఓవర్ మీద ఆ కంటైనర్ రెండు టైర్లు ప్రమాదవశాత్తు ఊడిపోయాయి. రెండు టైర్లు దొర్లుకుంటూ వచ్చి కింద ఉన్న ఓ ఆటో, మోటారు బైక్‌పై పడ్డాయి. అదే మార్గంలో నడుచుకుంటూ వెళ్తున్న వీరబ్రహ్మేంద్రపై కూడా పడటంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో ఆటో దెబ్బతింది. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధాని బహిరంగ సభకు స్థల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

ఓర్వకల్లు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ మండలంలో పర్యటించారు. ప్రధాని పర్యటించబోయే ప్రదేశాలతో పాటు బహిరంగ సభ జరిగే ప్రాంతాన్ని వారు పరిశీలించారు. మండలంలోని గుట్టపాడు గ్రామ సమీపంలోని జైరాజ్ ఇస్పాత్ ఉక్కు పరిశ్రమ వద్ద, నన్నూరు సమీపంలో ఉన్న రాగమయూరిలోని మరో ప్రదేశాన్ని బహిరంగసభ కోసం పరిశీలించారు. బహిరంగ సభ ఎక్కడన్నది అధికారికంగా ప్రకటించలేదు. ఈనెల 16న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేశ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు జిల్లాకు రానున్నారు. కలెక్టర్, ఎస్పీ వెంట ఆర్డీవో సందీప్‌కుమార్, డీఎస్పీ బాబుప్రసాద్, తహసీల్దార్, కర్నూలు రూరల్ సీఐ, ఎస్ఐ, సర్వేయర్ పాల్గొన్నారు.

బంగారం చోరీ

ఎమ్మిగనూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయిని వసంతలక్ష్మి ఇంట్లో చోరీ జరిగింది. వివరాలివీ.. వసంతలక్ష్మి ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా దసరా సెలవులకు ఊరెళ్లారు. సెలవులు ముగించుకొని శనివారం ఇంటికి వచ్చిన ఆమె ఇంటి తాళాలు తెరిచి ఉండాటాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడంతో బంగారం చోరీటం, అందులోని బంగారం కనిపించకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు తులాల బంగారం, కొన్ని వస్తువులు దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు అందిందని పట్టణ పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కోవెలకుంట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుందూ నదిలో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. వివరాలు... మండలంలోని భీమునిపాడు గ్రామ సమీపంలో కుందూ నదిలో ఎగువ ప్రాంతం నుంచి శవం కొట్టుకు వచ్చింది. గ్రామస్థులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకొని శవాన్ని బయటకు తీశారు. తెల్ల జిబ్బా ధరించి, ఎర్రని మొలతాడు కలిగి ఉన్నాడని, సుమారు 40-50 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందన్నారు. ఎవరైనా ఆనవాళ్లు గుర్తిస్తే కోవెలకుంట్ల పోలీసుస్టేషన్ సంప్రదిం చాలన్నారు. శవం ఆచూకీ తెలిసినవారు సీఐ: 9121101173, ఎస్ఐ 9121101174 అనే నెంబర్లకు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు.

ఆటో డ్రైవర్లకు అండగా ప్రభుత్వం

- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య
- ఆటో డ్రైవర్లతో పట్టణంలో భారీ ర్యాలీ

నందికొట్కూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగకు ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం పట్టణ శివారు లోని 'ఆటో డ్రైవర్ల సేవ'లో కార్యక్రమంలో భాగంగా జమ్మిచెట్టు వద్ద నుంచి కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి చాముండి ఫంక్షన్ హాల్ వరకు ఆటోలో చేరుకున్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆటో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న విషయాన్ని గమనించిన కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచేందుకు 'ఆటో డ్రైవర్ల సేవ'లో పథకాన్ని తీసుకవచ్చిందన్నారు. నందికొట్కూరు నియోకవర్గంలోని ఆరు మండలాల్లో 1637 కుటుంబాలకు రూ.2,54,55,000 నగదు ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమ అయ్యిందన్నారు. నందికొట్కూరు మండలంలో 577 మంది లబ్ధిదారులకు రూ.86,55,000, పగిడ్యాల మండలంలో 177 మందికి రూ.26,55,000, మిడ్తూరు మండలంలో 276 మందికి 41,40,000, జూపాడుబంగ్లాలో 239 మందికి 33,85,000, పాములపాడు మండలంలో 225 మందికి రూ.33,75,000, కొత్తపల్లి మండలంలో 203 మందికి రూ.30,45,000 నగదును లబ్ధిదారులు పొందారన్నారు. కాగా, సమావేశం జరుగుతుండగానే ప్రభుత్వం నుంచి తమ ఖాతాలో రూ.15 వేలు జమ అయ్యాయని ఆటో కార్మికులు ఎమ్మెల్యేకు మెసేజ్‌లను చూపించారు. సమావేశంలో నందికొట్కూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ వీరంప్రసాద్‌రెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు దేవళ్ల మురళీ, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, సొసైటీ ఛైర్మన్లు ముర్తుజావళి, మద్దూరు సర్వోత్తంరెడ్డి, నందికొట్కూరు, కొత్తపల్లి, జూపాడుబంగా, పగిడ్యాల మండల కన్వీనర్లు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, లింగస్వామిగౌడ్, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య


సమావేశానికి హాజరైన ఆటో డ్రైవర్లు, కుటుంబ సభ్యులు


ఆటోలో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

చాలా సంతోషం



స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులో ఉన్న ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం రూ.15 వేలు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబాలకు ఈ నగదు ఎంతగానో ఉపయోగపడుతోంది. కూటమి ప్రభుత్వం తమకు చేసిన మేలు మరువలేము.

● రమేష్, ఆటో డ్రైవర్, నందికొట్కూరు

పని గంటలను సవరించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగేశ్వరరావు

నందికొట్కూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 13 గంటలకు మార్చడం అంటే కార్మికుల శ్రమను దోపిడీ చేయడమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నందికొట్కూరులోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఎంతో మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. పట్టపగలే మహిళలకు రక్షణ లేక అత్యాచారాలకు, హత్యలకు గురవుతుంటే రాత్రిపూట కూడా మహిళలు పని చేయాలని కొత్త చట్టాన్ని తీసుకురావడం విచారకరమన్నారు. పెంచిన పని గంటలను సవరించకపోతే ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం నాయకులు గోపాలకృష్ణ, కొంగర వెంకటేశ్వర్లు, బోయ స్వాములు, కృష్ణ పాల్గొన్నారు.

'చలో తిరుపతి'ని జయప్రదం చేయాలి

నందికొట్కూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న చేపట్టిన చలో తిరుపతి సీఎండీ ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో పలు డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా నయాకులు మధు, కృష్ణ, కుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

నందికొట్కూరు రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని లెప్రసీ, ఎయిడ్స్ క్షయ నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ శారదా బాయి సూచించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో యువతకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. మండలంలోని దామగట్ల, బొల్లవరం, బ్రాహ్మణకొట్కూరు గ్రామాల్లోని విద్యార్థులకు, యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామీణ యువత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం: ఎమ్మెల్యే

నందికొట్కూరు రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. అల్లూరు గ్రామానికి చెందిన కావ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయిన చెక్కును శనివారం అల్లూరు గ్రామంలో మాండ్ర నివాసంలో బాధితకుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నందికొట్కూరు మండల టీడీపీ కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథరెడ్డి, వడ్డెమాను పర్వంచ్ రామచంద్రుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పాములపాడు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జారీ చేసిన నూతన రేషన్ స్మార్ట్ కార్డుల ను శనివారం మండల కేంద్రంలో వీఆర్వోలు పంపిణీ చేశారు. తహసీల్దార్ సుభద్రమ్మ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి వీఆర్వోలు స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు.

నాసిరకం పనులు చేస్తే బిల్లులు నిలిపేస్తాం

● ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహ్మద్ జుబేర్

కొత్తపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గిరిజన గూడేల్లో దాహార్తి తీర్చేందుకు చేపడుతున్న తాగునీటి పైపులైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే బిల్లులు నిలిపివేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహ్మద్ జుబేర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్దేశ్వరం గూడేల్లో చేపడుతున్న పైపులైన్ నిర్మాణాల పనులను ఏఈ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద ప్రభుత్వం జానాలగూడెంకు రూ.6లక్షలు, సిద్దేశ్వరానికి రూ.3లక్షలు, బలపాల తిప్పకు రూ.4 లక్షల నిధులతో ఇంటింటికి తాగునీరు అందించేందుకు పైపులైన్, కుళాయి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పైపులైన్ నిర్మాణం పనులు చేపట్టాలని కాంట్రాక్టరుకు ఏఈ సూచించారు.

మహానందిలో భక్తుల రద్దీ

మహానంది, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రం శనివారం భక్తుల రద్దీ కనిపించింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి వేలాదిమంది మహానందీశ్వరుడి దర్శనం కోసం తరలి వచ్చారు. ముందుగా ఆలయం ప్రాంగణంలోని కోనేర్లల్లో పుణ్య స్నానాలు ఆచరించారు. పరమశివుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్ర పరిసరాల్లోని నవనంది క్షేత్రాలైన వినాయకనంది, గరుడనందీశ్వరుని ఆలయాలను దర్శించుకున్నారు. భారీ నంది విగ్రహాన్ని తిలకించారు. రాత్రి వరకు ఆలయ వీధుల్లో భక్తుల సందడి నెలకొంది.

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

పాణ్యం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యుత్ కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మధు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ నెల 13న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మికులు నరసింహ రావు, శ్రీనివాసులు, గోపాల్, జనార్దన్ ప్రసాద్, షరీఫ్ పాల్గొన్నారు.

7న విజయవాడలో ధర్నా

గడివేముల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ధర్నాచౌక్‌లో ఈనెల 7న నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ నంద్యాల ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు ఉపాధ్యాయులను కోరారు. గడిగరేవుల హైస్కూల్‌లో శనివారం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలస్వామి, రాంపుల్లారెడ్డి, మత్స్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతులు

నంద్యాల కల్చరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పద్మావతినగర్ ఇండోర్ స్టేడియంలో దసరా సందర్భంగా జానపద నృత్య ప్రదర్శన పోటీలను గంగిశెట్టి దీపక్‌కుమార్ సహకారంతో నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు శనివారం గంగిశెట్టి విజయకుమార్ ఆధ్వర్యంలో నగదు బహుమతులను అందజేశారు. బైటిపేట జంబులా పరమేశ్వరీ బృందానికి మొదటి బహుమతి రూ. 50వేల నగదు, వైఎస్‌నగర్ మణికంఠ బృందానికి రెండవ బహుమతి రూ. 30వేలు, దళితవాడ దుర్గబృందానికి మూడవ బహుమతి రూ. 20వేలు అందజేశారు. అలాగే ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు గుడిపాటిగడ్డ శక్తిబృందం, ఉప్పరిపేట బృందం, బయటిపేట కాళిబృందాలకు రూ. పదివేల నగదును అందజేశారు. కార్యక్రమంలో రచయిత కొప్పుల ప్రసాద్, స్మార్ట్ సిటీ నంద్యాల బృందం సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలి

నంద్యాల నూనెపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఈ నెల 7న నిర్వహించనున్న మహర్షి వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య శనివారం కోరారు. కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వాల్మీకి, కులాల సంఘాల నాయకులు హాజరవ్వాలన్నారు.

శ్రీశైల దేవస్థానానికి మినీ బస్సు విరాళం


ఏఈవోకు వాహన తాళం ఇస్తున్న మంత్రి నారా లోకేశ్

శ్రీశైలం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): శ్రీశైల మల్లన్న భక్తుల సౌకర్యార్థం శ్రీశైలదేవస్థానానికి విజయవాడకు చెందిన సూర్య కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు మినీ బస్సును విరాళంగా ఇచ్చారు. శనివారం అమరావతి ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ నివాసములో వాహనం తాళాలను మంత్రి లోకేశ్ దేవస్థానం ఏఈవో కె. వెంకటేశ్వరరావుకు అందజేశారు. 25 సీట్ల సామర్థ్యం గల మినీ బస్సు విలువ రూ. 23లక్షలు ఉంటుందన్నారు. అధికారులు లడ్డూ ప్రసాదాన్ని, స్వామి,అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో 20 సూత్రాల కమిటీ మాజీ ఛైర్మన్ వై. సాయిబాబు, దేవస్థానం పర్యవేక్షకుడు ఆర్. మల్లికార్జున పాల్గొన్నారు.

15 నుంచి దరఖాస్తుల స్వీకరణ

నంద్యాల రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : దీపావళి సందర్భంగా టపాసు విక్రయాశాలలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు ఈ నెల 15 నుంచి దరఖాస్తులు చేసుకోవాలని నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి చల్లా విశ్వనాథ్ పేర్కొన్నారు. దరఖాస్తుదారుడు ఫారం- ఈ పూర్తిచేసి, నివాస ధృవీకరణ, 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు రూ.500 చలానాను వెబ్‌సైట్‌లో తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంట్స్‌కు జమ చేయాలన్నారు. దరఖాస్తులు (మూడు సెట్లు) రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వాణిజ్య పన్ను శాఖల అధికారులందరూ ఒకే చోట ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. గతంలో పొందిన లైసెన్సులు చెల్లుబాటు కావని తెలిపారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు గ్రీన్ కాకర్స్ మాత్రమే విక్రయించాలన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

● మండల సమావేశంలో ఎంపీపీ ఆర్థర్‌సైమన్

గోస్పాడు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుడాలని ఎంపీపీ ఆర్థర్‌షైమన్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని, తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అధికారులు రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఉపాధిహామీ పథకంలో కొందరికి వేతనాలు అందలేదన్నారు. ఏవో స్వప్నిక మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులందరికీ ఎరువులు అందించామన్నారు. రబీ సీజన్ ప్రారంభమైందని ప్రధాన పంట అయిన శెనగకు ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలను అందిస్తుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ షేక్‌మోహిద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల పురోగతిపై చర్చించారు. సమావేశంలో ఎంపీడీవో హమానుల్లా, మండల ఉపాధ్యక్షుడు రాజు, పీఆర్ ఏఈ పుల్లయ్య, ఏపీవో గంగన్న, సర్పంచులు కోటేశ్వరరెడ్డి, ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కేసీ కాలువలో మహిళ మృతదేహం లభ్యం

పగిడ్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని పగిడ్యాల గ్రామ సమీపంలోని కేసీ కాలువలో శనివారం గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైనట్లు ఏఎస్ఐ సుబ్బరావు తెలిపారు. శవం ఉబ్బిపోవడంతో పాటు గుర్తు పట్టేందుకు అవకాశం లేదన్నారు. మహిళ వయస్సు సుమారు 40 -50 ఏళ్ల ఉంటుందని, ఎరుపు రంగు లంగా, జాకెట్ కలిగి ఉందన్నారు. గ్రామ వీఆర్వో భగవన్‌దాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. శవాన్ని నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

విద్యుత్ సర్దుబాటు చార్జీలు ట్రూడౌన్ చేయాలి

ఆత్మకూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సర్దుబాటు చార్జీలను ట్రూడౌన్ చేయాలని సీపీఎం నాయకులు రణధీర్, సుధాకర్, రామ్‌నాయక్, సురేంద్ర, వీరన్న అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.923కోట్లను ట్రూడౌన్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటు చార్జీలు వేయడం సరికాదన్నారు.

వైభవంగా దుర్గమ్మ నిమజ్జనం



నెహ్రూనగర్‌లో దుర్గామాతను ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్తున్న స్థానికులు

పగిడ్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవరాత్రులలో భాగంగా మండల పరిధిలోని నెహ్రూనగర్‌లో వివిధ రూపాలలో పూజలు అందుకున్న దుర్గాదేవి అమ్మవారిని 12వ రోజు శనివారం వైభవంగా భక్తులు కృష్ణనదిలో నిమజ్జనం చేశారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలతో వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు, పిల్లలు నృత్యాలు, భజన, కోలాటలతో సందడి చేశారు. అనంతరం మూర్వకొండ ఘాట్ సమీపంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సందడిగా సాగిన వసంతోత్సవం

ఆత్మకూరు: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం వసంతోత్సవం సందడిగా సాగింది. పండుగ సాంప్రదాయం ప్రకారం విజయదశమి మరుసటి రోజు శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారికి గ్రామోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆ మరుసటి రోజున వసంతోత్సవంతో రంగులు చల్లుకుంటూ పండుగ విజయవంతమైందని ఆనందంగా సంబరాలు చేసుకున్నారు. అలాగే ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. ఆర్యవైశ్యులందరు సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణరు మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రులను సందర్భంగా శ్రీవాసవీ మాత ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగేందుకు సహకరించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నందీశ్వర స్వామివారికి పరోక్ష సేవ

శ్రీశైలం,అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): నందీశ్వర స్వామివారికి శనివారం మధ్యాహ్నం త్రయోదశి ఘడియలు రావడంతో పరోక్ష సేవగా విశేషార్చన జరిపారు. దేవస్థాన సేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం చేశారు. 13 మంది తెలుగు రాష్ట్రాల భక్తులు పరోక్షసేవలో విశేష పూజలు చేశారు. ముందుగా మహాగణపతి పూజ చేశారు. తదుపరి నందీశ్వరస్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు.

అమ్మవారి ప్రధానార్చకులకు ఆత్మీయ సత్కారం

శ్రీశైల క్షేత్రంలో అమ్మవారి ప్రధానార్చకులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఉమానాగ్వేరశాస్త్రికి శనివారం ఆత్మీయ సత్కారం చేశారు. ఈవో ఎం. శ్రీనివాసరావు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రధానార్చకులకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

అలరించిన తోలుబొమ్మలాట

శ్రీశైలం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధనలో శనివారం కడప జిల్లా పోరుమామిళ్ల వైవీ నరసింహారావు తోలుబొమ్మలాట ప్రదర్శించారు. కథకులుగా వి. నరసింహరావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని కొండమ్మ, రామరావు, పావని అందించారు. ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

భద్రత ప్రశ్నార్థకం

(5వ పేజీ తరువాయి)

రెండో వరుసలోని మట్టికట్ట నుంచి నీరు భారీగా చిమ్ముతూ బయటకు వచ్చాయి. మరో రెండు గంటల తరువాత మూడవ వరుసలోని మట్టికట్ట నుంచి నీరు బయటకు వస్తుంది. ఈసారి కూడా మట్టి, కంకరు వేసి అధికారులు తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెట్టారు.

పలు గ్రామాలకు ప్రమాదమే..

రిజర్వాయర్‌కు ఏమాత్రం ప్రమాదం వాటిల్లినా లోతట్టు గ్రామాలైన ఓబులాపురం, శింగనపల్లె, చెన్నంపల్లె, శివవరం, నిచ్చెనమెట్ల, అన్నవరం, చిన్నకొట్టాల గ్రామాలు మునకకు గురయ్యే అవకాశం ఉంది. వేలాది ఎకరాల్లో సాగైన పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. టీడీపీ నాయకులు కుంగిన రివిట్‌మెంట్‌ను పరిశీలించారు. విషయాన్ని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో అప్రమత్తమైన అధికారులు కుంగిన రివిట్‌మెంట్‌ను పరిశీలించారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

రిజర్వాయర్ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఎస్‌ఈ శేఖర్‌రెడ్డి రిజర్వాయర్ వద్దకు చేరుకొని కుంగిన రివిట్‌మెంట్‌ను పరిశీలించారు.

● శుభకుమార్, ఈఈ, ఎస్సార్బీసీ, అవుకు

మునక తప్పదు



రిజర్వాయర్‌కు ఏదైనా ప్రమాదం సంభవిస్తే లోతట్టు గ్రామాలు మునకకు గురికాక తప్పదు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేపట్టాలి.

●లక్ష్మయ్య, రైతు, అవుకు

శాశ్వత మరమ్మతులు చేపట్టాలి



రివిట్‌మెంట్ కుంగి మట్టికట్టల నుంచి నీరు బయటకు వస్తుంది. రిజర్వాయర్ పరి స్థితి ప్రమాదకరంగా కనిపిస్తుంది. అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి.

● రామనాథరెడ్డి, రైతు, చెన్నంపల్లె


మాట్లాడుతున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

శ్రామికుల సంక్షేమమే ధ్యేయం

● శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): శ్రామికుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్‌సెంటర్ వరకు ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆయనే స్వయంగా ఆటో నడిపి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో వాహన మిత్ర పేరిట ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10వేల సాయం ఇచ్చి జరిమానాలు, ఇతర వాహన ట్యాక్సీల పేరిట రూ.30వేల వరకు దోపిడీ చేశారని ఆరోపించారు. అయితే తమ ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై ఎలాంటి భారం వేయకుండానే ఏడాదికి రూ.15వేల సాయం చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరింత సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మోమిన్ షబానా, ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, ఎంపీఐ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో నాగేంద్ర, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, టీడీపీ నాయకులు వేణుగోపాల్, రవీంద్రబాబు, శివప్రసాద్‌రెడ్డి, తిరుపమయ్య, నాగూర్‌ఖాన్, షాబుద్దీన్, అబ్దుల్లాపురం బాషా, నజీర్‌అహ్మద్, మల్లికార్జునరెడ్డి, రామ్మూర్తి, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారుల జాబితాను అందిస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

'ఆటో డ్రైవర్ల సేవ'లో ప్రభుత్వం

బండిఆత్మకూరు అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని ఎంపీడీవో గాయత్రి అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం మండలపరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్కరికి ఎలాంటి పన్నుల విధింపు లేకుండా కూటమి ప్రభుత్వం రూ15వేలు జమ చేస్తోందన్నారు. టీడీపీని ఎప్పటికీ మరువరాదని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇలా ఉండగా, మండల ప్రధాన కార్యదర్శి చలమయ్య తనను వేదికపైకి ఎందుకు ఆహ్వానించలేదని మండల కన్వీనర్ కృష్ణారెడ్డితో వాగ్వాదానికి దిగారు. అధికారులు, నాయకులు ఈ వివాదంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. సభలో ఉద్రిక్తత చోటుచేసుకోగా కృష్ణారెడ్డి క్షమాపణ కోరడంతో సర్దుమనిగింది. కార్యక్రమంలో తహసీల్దారు పద్మావతమ్మ, సుబ్బారెడ్డి, లక్ష్మీదేవి, మాజీ కన్వీనర్ నరసింహారెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు మనోహర్‌చౌదరి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి


మాట్లాడుతున్న రామలింగారెడ్డి

మహానంది, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేసీ కెనాల్ ప్రాజెక్ట్ ఛైర్మన్ బన్నూరి రామలింగారెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లి సచివాలయం-1లో 'ఆటో డ్రైవర్ల సేవ'పై లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ యశస్విని, సర్పంచ్ చంటి, గోపవరం సహకార సంఘం అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు శశికళారెడ్డి, కలర్స్ రవినాథరావు, నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, ఆర్ఎస్ శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం అన్ని వర్గాలకు అండ


మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి

గడివేముల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం 'ఆటో డ్రైవర్ల సేవ'లో పథకాన్ని ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మండలానికి చెందిన 223 మంది ఆటో డ్రైవర్లకు వారి ఖాతాలో రూ.15 వేలు చొప్పున రూ.33.45 లక్షలు జమ చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాన్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకట్ రెడ్డి సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

భద్రత ప్రశ్నార్థకం

(5వ పేజీ తరువాయి)

రెండో వరుసలోని మట్టికట్ట నుంచి నీరు భారీగా చిమ్ముతూ బయటకు వచ్చాయి. మరో రెండు గంటల తరువాత మూడవ వరుసలోని మట్టికట్ట నుంచి నీరు బయటకు వస్తుంది. ఈసారి కూడా మట్టి, కంకరు వేసి అధికారులు తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెట్టారు.

పలు గ్రామాలు మునకకు..

రిజర్వాయర్‌కు ఏమాత్రం ప్రమాదం వాటిల్లినా లోతట్టు గ్రామాలైన ఓబులాపురం, శింగనపల్లె, చెన్నంపల్లె, శివవరం, నిచ్చెనమెట్ల, అన్నవరం, చిన్నకొట్టాల గ్రామాలు మునకకు గురయ్యే అవకాశం ఉంది. వేలాది ఎకరాల్లో సాగైన పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదముంది. టీడీపీ నాయకులు కుంగిన రివిట్‌మెంట్‌ను పరిశీలించారు. విషయాన్ని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో అధికారులు కుంగిన రివిట్‌మెంట్‌ను పరిశీలించారు.



మునక తప్పదు : లక్ష్మయ్య, అవుకు

రిజర్వాయర్‌కు ప్రమాదం సంభవిస్తే లోతట్టు గ్రామాలు మునకకు గురికాక తప్పదు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేపట్టాలి.



శాశ్వత మరమ్మతులు చేపట్టాలి - రామనాథరెడ్డి, చెన్నంపల్లె

రివిట్‌మెంట్ కుంగి మట్టికట్టల నుంచి నీరు బయటకు వస్తుంది. రిజర్వాయర్ పరి స్థితి ప్రమాదకరంగా కనిపిస్తుంది. అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం : శుభకుమార్, ఈఈ

రిజర్వాయర్ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఎస్‌ఈ శేఖర్‌రెడ్డి రిజర్వాయర్ వద్దకు చేరుకొని కుంగిన రివిట్‌మెంట్‌ను పరిశీలించారు.

'పరువు నష్టం దావా వేస్తా..'



మాట్లాడుతున్న కన్వీనర్ ఎల్ల నాగయ్య

బేతంచెర్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్దిలేటి స్వామి క్షేత్రానికి చైర్మన్‌గా ఉంటూ దేవాలయ అభివృద్ధికి కృషి చేశానే తప్ప దేవాలయ భూములను తన కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన రంగాపురం గ్రామానికి చెందిన సంపతి మోహన్‌రావు, అతని వెనుక ఉన్న వ్యక్తులపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానన్నారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. తాను ఎవరి భూములు లాక్కోలేదన్నారు.



బనగానపల్లెలో ఆటో డ్రైవర్ల ర్యాలీలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



ఆళ్లగడ్డలో ఆటోడ్రైవర్ల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ



డోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

ఆటో డ్రైవర్ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి బీసీ

బనగానపల్లె, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి మంత్రి బీసీ శ్రీకారం చుట్టారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. బనగానపల్లె పట్టణంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి బీసీ పాల్గొన్నారు. కొత్త బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,170మంది లబ్ధిదారులకు చెక్కును ఆటో డ్రైవర్లకు మంత్రి అందించారు. మంత్రి బీసీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు మాట ఇవ్వనప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంగల పరమేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ బురానుద్దీన్, కాశింబాషా, వంగల పరమేశ్వరరెడ్డి, అత్తార్ కలాం మౌళీశ్వరరెడ్డి, తిరుమలయ్య, భూషన్న, సలాం, జహంగీర్, అహ్మద్‌హుసేన్, నియాజ్, నంద్యాల రామేశ్వరరెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, హైదర్, ఆర్డీవో తిరుమలనాయుడు, నియోజకవర్గం ప్రత్యేక అధికారి రాంభూపాల్‌రెడ్డి, మండల స్పెషల్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, డీఎల్‌పీవో నరసింహారెడ్డి, ఎంపీడీవో బాలాంజనేయులు, తహసీల్దారు నారాయణరెడ్డి

ఇది ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం

డోన్ టౌన్: పేద ప్రజలకు సేవ చేస్తున్న ప్రజల ప్రభుత్వం టీడీపీనే అని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం నుంచి శ్రీరామ ట్యాకీస్, పాతబస్టాండు మీదుగా ఎమ్మెల్యే కోట్ల ఆటో డ్రైవర్లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీఖానాలోని ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఆర్డీవో కేపీ నరసింహులు, డీఎల్‌డీవో నరసింహారెడ్డి, కమిషనర్ ప్రసాద్ గౌడు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో జి.వెంకటేశ్వరరెడ్డి, బేతంచెర్ల ఎంపీడీవో అబ్దుల్ రెహిమాన్, కమిషనర్ ప్రకాష్‌బాబు, సీఐ ఇంతియాజ్ బాషా, ఆర్టీవో క్రాంతి కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు వలసల రామకృష్ణ, కోట్రికే ఫణిరాజ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ పెద్ద కేశవయ్యగౌడు, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడు, టీఈ రాఘవేంద్ర గౌడు, చంద్రపల్లె లక్ష్మీనారాయణ యాదవ్, వెంకటనాయునిపల్లె శ్రీనివాసులు యాదవ్, కుమ్మరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో వాలాకు ఎమ్మెల్యే సంఘీభావం

ఆళ్లగడ్డ: ఆటోడ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం నిలిస్తోందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఎంపీడీవో నూర్‌జహాన్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఆటోల ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జండా ఊపి ఆటో ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఆటో నడుపుతూ మున్సిపల్ కార్యాలయం చేరుకొని ఆటో వాలాకు సంఘీ భావం తెలిపారు. సమావేశంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ చల్లా, స్పెషల్ ఆఫీసర్స్ నాయక్, సత్యనారాయణ, లీలావతి, హరిగోపాల్, వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్‌నాయక్, డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ అధికారి సునితారెడ్డి, తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు.

వైభవంగా అహోబిలేశుడి ద్వాదశి ఆరాధన

46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



పవిత్రోత్సవంలో స్వామి, అమ్మవార్లు

ఆళ్లగడ్డ, అక్టోబర్ 4(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం క్షేత్రంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ద్వాదశి ఆరాధన మహోత్సాన్ని వైభవంగా నిర్వహించారు. 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు పల్లకి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అహోబిల మఠంలో ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ద్వాదశరాధన కార్యక్రమం నిర్వహించారు.

టీడీపీతోనే పేదల సంక్షేమం

చాగలమర్రి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ తోనే పేదల సంక్షేమం సాధ్యమని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా తెలిపారు. శనివారం కొత్తగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను కార్డుదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కొలిమి ఉసేన్‌వలి, టీడీపీ నాయకులు మౌళాలి, అనిఫ్, బాష, నాగూర్‌వలి, జల్సాగౌస్, ఇంతియాజ్, వీఆర్వో బాబయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్యాపిలి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : దసరా ఉత్సవాల్లో తీవ్రగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ కర్నూలు ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్‌ఐ మధుసూదన్ తెలిపారు. పట్టణానికి చెందిన ఖాజా హుసేన్(5) దసరా ఉత్సవాల్లో ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో బాధితుడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రుద్రవరానికి చెందిన రైతు..

రుద్రవరం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రుద్రవరం గ్రామానికి చెందిన రైతు ఉషాకిరణ్ (37) అనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శనివారం ఎస్‌ఐ మహ్మద్‌రఫి తెలిపారు. గత నెల13న మొక్కజొన్న పంటలో గట్లకు గడ్డి మందు పిచికారీ చేస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు మార్కెట్‌యార్డు కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

కోవెలకుంట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె మార్కెట్‌యార్డులో నిర్వహించే కోవెలకుంట్ల, బనగానపల్లె మార్కెట్ యార్డు చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, డైరక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు కోవెలకుంట్ల సహకారం సంఘం అధ్యక్షుడు గువ్వలసుబ్బారెడ్డి శనివారం తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణ కార్యక్రమానికి టీడీపీ బీజేపీ, జనసేన పార్టీనాయకులు, అభిమానులు భారీగా తరలిరావాలని కోరారు.